క్లుప్తంగా

ఖాకీ దుస్తుల పంపిణీ

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్ల పాడు స్టేజీ వద్ద నామా ముత్తయ్య ట్రస్టు ఆధ్వర్యాన మంగళవారం ఆటో డ్రైవర్లకు రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు చేతులమీదుగా ఖాకీ చొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ నామా నాగేశ్వరరావు పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరన్న, ఉపాధ్యక్షుడు మల్లారపు శ్రీధర్‌గౌడ్, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు, నామా సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, సర్పంచ్‌లు మంచానాయక్, రంగా తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం



కమిటీ ప్రతినిధులతో రాయల నాగేశ్వరరావు

నేలకొండపల్లి: మండలంలోని ఆచార్లగూడెంలో నిర్మిస్తున్న కాటమరాజు దేవాలయానికి టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు మంగళవారం రూ.25 వేల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సైదులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు గద్దర్ యాది సభ

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లిలో అంబేద్కర్ సెంటర్‌లో బుధవారం సాయంత్రం గద్దర్ యాది సభను నిర్వహిస్తున్నట్లు జానపద కళాకారుడు పెద్దపాక విజయ్ తెలిపారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు పలువురు ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ ఐడియాలజిస్ట్‌లు, కవులు, గాయకులు, సామాజిక ఉద్యమ నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ఎంబీబీఎస్‌లో సీటు



కార్తీక(ఫైల్)

కూసుమంచి: మండలంలోని నాయకన్‌గూడెం గ్రామానికి చెందిన ఉల్లోజు వెంకన్న, రేణుక దంపతుల కుమార్తె కార్తీక నీట్ మొదటి రౌండ్ కౌన్సెలింగ్‌లో హైదరాబాద్‌లోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. కార్తీక 5వ తరగతి వరకు గ్రామంలోని వివేకానంద పాఠశాలలో చదవగా, ఆరు నుంచి 12 వరకు పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయంలో విద్యనభ్యసించింది. ఈ సందర్భంగా విద్యాలయ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నాగభూషణంతో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

పోలీస్‌స్టేషన్ సమీపాన ఘర్షణ

నేలకొండపల్లి: ఒక కేసు విషయమై ఇరువర్గాల వారిని మంగళవారం నేలకొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు తీసుకురాగా, ఆవరణలోనే వాదనకు దిగారు. మండలంలోని కోరట్లగూడెంలో జరిగిన పంచాయితీకి సంబంధించి ఇరువర్గాల వారు మంగళవారం పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. ఇందులో ఇద్దరు యువకుల మధ్య తీవ్రస్థాయిలో అరుపులు, కేకలతో వాదనకు దిగడంతో పోలీసులు మందలించి బయటకు పంపారు. అయితే, బయటకు వెళ్లాక పరస్పర దాడులకు దిగడంతో పోలీసులు రంగప్రవేశం చేసి చెదరగొట్టారు.

నగరంలో సినిమాలు

తిరుమల	గాంఢీవ అర్జున
వినోద	జైలర్
సాయిరాం	బెదురులంక, జైలర్
ఆదిత్య	కింగ్ ఆఫ్ కొత
శ్రీనివాస	భోళాశంకర్
సుందర్	దక్ష, రెంట్ (నాట్ ఫర్ సేల్)

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	5
వంకాయ	36		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	46		20
కాకర	40	చుక్కకూర	4
బోడ కాకర	200		20
బీర	26	తోటకూర	5
దొండ	34		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	18		20
క్యాలీఫ్లవర్	40	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	36	పుదీన	1
క్యారెట్	46		20
క్యాప్సికం	40	-ఖమ్మం వ్యవసాయం	

రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు

రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



శంకుస్థాపనలో మంత్రి పువ్వాడ, పక్కన మేయర్ నీరజ, కమిషనర్ ఆదర్శ్ తదితరులు

ఖమ్మంఅర్బన్: వివిధ పథకాల ద్వారా రూ.కోట్లలో నిధులు వెచ్చిస్తూ నగరంలో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వెల్లడించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి వెచ్చించిన రూ.1.80కోట్లతో 9, 13వ డివిజన్లలో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి మంగళవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఖమ్మం నగరం శరవేగంగా విస్తరిస్తుండడానికి అభివృద్ధే కారణమని తెలిపారు. గడిచిన ఇరవై ఏళ్లలో ఏనాడు ఇంత అభివృద్ధి జరగలేదని, ప్రజలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించినట్లు చెప్పారు. ఎక్కడ వివక్షత చూపకుండా నగరమంతా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన రూ.50 కోట్ల నిధులతో డివిజన్‌కు రూ.45లక్షలు కేటాయించి సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మిస్తున్నామన్నారు. టేకులపల్లి వద్ద నూతన బ్రిడ్జి కోసం ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, జాన్‌బీ, అధికారులు, నాయకులు రంజిత్, కృష్ణలాల్, ధరణి, వల్లభనేని రామారావు, నాగుల్‌మీరా, చిరుమామిళ్ల నాగేశ్వరరావు, పగడాల నాగరాజు పాల్గొన్నారు.

లెర్నింగ్ లైసెన్సులు పంపిణీ..

ఖమ్మంమయూరిసెంటర్: పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్సు మేళాలో భాగంగా మంగళవారం పలువురికి ఎల్ఎల్ఆర్ లైసెన్సులను మంత్రి పువ్వాడ పంపిణీ చేశారు. వీడీవోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఆయన లైసెన్స్‌లు అందజేసి మాట్లాడారు. ఇప్పటివరకు 4,730 మందికి లైసెన్సులు అందజేసినట్లు తెలిపారు. మేయర్, సుడా చైర్మన్‌లతో పాటు డీటీఓ తోట కిషన్‌రావు, జిల్లా ఆర్‌టీఓ మెంబర్ వల్లభనేని రామారావు, కార్పొరేటర్లు మక్బూల్, దండా జ్యోతిరెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, బత్తుల మురళి, కన్నం ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు.

కాగా, రఘునాథపాలెం మండలం మండలంలోని చింతగుర్తికి చెందిన దస్తగిరి(80) మృతి చెందగా ఆయన మృతదేహం వద్ద మంత్రి పువ్వాడ నివాళులర్పించారు. సుడా చైర్మన్ విజయ్‌కుమార్, సర్పంచ్ మెంటెం రామారావుతోపాటు అఫ్జల్, మద్దినేని వెంకటరమణ, కుర్రా భాస్కర్‌రావు, మందడపు సుధాకర్, తాతా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆడ పిల్లలకు చదువే ఆయుధం

సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ భారత రాణి



సదస్సులో మాట్లాడుతున్న భారత రాణి

ఖమ్మంగాంధీచౌక్: ఆడపిల్లలకు చదవే ఆయుధమని చైల్డ్‌లైన్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ భారత రాణి అన్నారు. చైల్డ్‌లైన్ 1098 ఆధ్వర్యాన నగరంలోని ఇందిరానగర్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన బాలికల హక్కులు, సాధికారతపై అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. స్త్రీలు ఉపాధి, ఉద్యోగ రంగల్లో ఉంటే ఆ కుటుంబం ఉన్నతంగా ఉంటుందని, చదవును మధ్యలో ఆపడం ద్వారా అవమానాలు ఎదురవుతాయని తెలిపారు. చైల్డ్‌లైన్ కో–ఆర్డినేటర్ కె శ్రీనివాస్ మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలు, బాలికల విద్యను ప్రోత్సహించాలని తెలిపారు. బాలల సమస్యలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలికలపై లైంగిక హింస తదితర అంశాలు గుర్తిస్తే వెంటనే 1098 లేదా 100కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాంటీ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ బాధ్యులు నరసింహారావు, హెచ్ఎం హరిప్రసాద్, ఉపాధ్యాయులు, బాల బాలికలు పాల్గొన్నారు.

రెండో ఏఎన్ఎంల ధర్నాకు సంఘీభావం



ధర్నాకు టీడీపీ నాయకుల సంఘీభావం

ఖమ్మంమయూరిసెంటర్: సమస్యలను పరిష్కరించి, తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యాన రెండో ఏఎన్ఎంలు చేపట్టిన నిరవధిక ధర్నాకు మంగళవారం టీడీపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ ఖమ్మం పార్లమెంటరీ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ.. ఏళ్లుగా జాతీయ ఆరోగ్య మిషన్ పథకం కింద విధులు నిర్వర్తిస్తున్న రెండో ఏఎన్ఎంలకు శ్రమకు తగిన వేతనం లేదని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి, వారిని తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎంలు జయమ్మ, భాగ్యమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులు రద్దు చేయాలి..

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా వైద్య అధికారుల ద్వారా రెండో ఏఎన్ఎంలకు ఇస్తున్న షోకాజ్ నోటీసులు రద్దు చేసుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో వారి చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా నోటీసులు ఇచ్చి తర్వాతే నిరవధిక సమ్మె, ధర్నాకు పూనుకున్నారని, ఇప్పుడు షోకాజ్ నోటీసులిచ్చి బెదిరింపులకు పాల్పడటం నీతిమాలిన చర్యగా భావిస్తున్నట్లు తెలిపారు.

ఓటు వినియోగంపై అవగాహన..



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న ఆర్‌ఓ రాజేశ్వరి

ఖమ్మంరూరల్/నేలకొండపల్లి: ఓటు హక్కు వినియోగంపై మండలాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యాన అవగాహన సదస్సులు నిర్వహించారు. ఖమ్మంరూరల్ మండలంలోని మద్దులపల్లిలో పాలేరు నియోజకవర్గ ఆర్ఓ రాజేశ్వరి అవగాహన కల్పించగా.. నేలకొండపల్లి మండలం మంగాపురం తండాలో తహసీల్‌లో జూనియర్ అసిస్టెంట్ సుందర్‌సింగ్ వీవీప్యాట్లు, ఈవీఎం వినియోగం, ఓటు వేయడం వంటి వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే స్థానిక బీఎల్‌వో వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ బీ.వీ.రామకృష్ణ, ఆర్ఐ కల్యాణి, బూత్ లెవల్ అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..

ఖమ్మం సహకారనగర్: సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క తనయుడు సూర్య విక్రమాదిత్య జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నం సేవా ఫౌండేషన్‌లో స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్రం(ఎస్‌టీఎఫ్ టీఎస్) ఆధ్వర్యాన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, నాయకులు హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, పాలకుర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'గ్రీన్ ఇండియా చాలెంజ్' భావితరాలకు స్ఫూర్తి



మొక్కకు నీరు పోస్తున్న తనికెళ్ల భరణి

ఖమ్మం వైద్యవిభాగం: ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ స్థాపించిన గ్రీన్ ఇండియా చాలెంజ్ భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని సినీ నటుడు తనికెళ్ల భరణి అభిప్రాయపడ్డారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ – సుజన దంపతులు ఆయనను మంగళవారం హైదరాబాద్‌లో కలవగా మొక్క నాటిన తనికెళ్ల భరణి మాట్లాడారు. అనంతరం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనను రాజశేఖర్ దంపతులు సన్మానించారు.

అభివృద్ధి పనుల పరిశీలన



సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయిగూడెంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మండల ఎంపీపీ బోడ మంగీలాల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, పల్లె ప్రగతి ద్వారా పల్లెలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని ఇందుకు గ్రామంలో రూ.50లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులే నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

హరికృష్ణకు నివాళి



నివాళులర్పిస్తున్న రామనాథం తదితరులు

ఖమ్మంఅర్బన్: టీడీపీ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు నందమూరి హరికృష్ణ వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యాన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షుడు కొండబాల కర్ణాకర్, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి చుండూరు రాజేశ్వరి, మండల అధ్యక్షులు మార్నీడు పుల్లారావు, తాళ్లూరి అప్పారావుతో పాటు నున్నా నవీన్, కూచిపూడి జై, తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి



ఖమ్మంమయూరిసెంటర్: పోలీస్ స్టేషన్‌లో ఆశా వర్కర్లు, నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్/కూసుమంచి: ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యాన కార్యకర్తలు ఖమ్మంలో మంత్రి, కూసుమంచిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టారు. ఖమ్మం నగరంలోని వీడీఓస్ కాలనీలోని మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించిన ఆశాకార్యకర్తలను పోలీసులు అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే కూసుమంచిలో ధర్నా అనంతరం ఎమ్మెల్యే పీఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మ విష్ణువర్ధన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్లపల్లి మోహన్‌రావు మాట్లాడుతూ.. గ్రామాల్లో అమలు జరిగే అనేక సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆశాలను వినియోగిస్తున్నారని, అయినా వారిని ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు. ఆశా కార్యకర్తలందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, పనికి తగిన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాల్లో సీఐటీయూ నాయకులు పి.రమ్య, జె.మంగమ్మ, రమణ, కమల, విజయ, ఝాన్సీ, రమ్య, శశిరేఖ, వీరన్న, ఆశా కార్యకర్తలు సంఘం జిల్లా నాయకురాలు భాగ్యమ్మ, మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లీశ్వరి, జ్యోతి, నాగమణి, పుష్ప, ఉమాదేవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

'మాతృశ్రీ'లో ఉచిత వైద్య శిబిరం



చంటి బిడ్డను చూపిస్తున్న వైద్యురాలు

ఖమ్మం వైద్యవిభాగం : ఖమ్మంలోని ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రమైన మాతృశ్రీ ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఈ శిబిరానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి సంతానం లేని దంపతులు చికిత్స కోసం వస్తున్నారని, దీంతో శిబిరాన్ని మరో వారం రోజుల పాటు పొడిగిస్తున్నామని డాక్టర్ నీరజ తెలిపారు. మంగళవారం ఆస్పత్రిలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గైనిక్ స్కాన్, ఆండ్రాలజీ కన్సల్టేషన్, జెనెటిక్ కౌన్సిలింగ్, సెమెన్ అనాలిసిస్‌తో రక్త పరీక్షలను అధునాతన పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రోజుకు 50 మందికి పైగా సంతానం లేని దంపతులు హాజరవుతున్నారని, వారందరికీ రూ.5 వేల విలువైన వివిధ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. సంతాన లేమితో బాధపడేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జానయ్యపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: సూర్యాపేట డీసీఎంఎస్ చైర్మన్ వట్టే జానయ్యయాదవ్‌పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యాన మంగళవారం రాపర్తినగర్ హైవే రోడ్డు బ్రిడ్జి వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో సూర్యాపేట నుంచి జానయ్య పోటీ చేస్తానని చెప్పడంతో తట్టుకోలేని జగదీశ్వరెడ్డి అక్రమ కేసులు పెట్టించి జైలుకు పంపాలని కుట్ర చేశారని ఆరోపించారు. వెంటనే కేసులు ఎత్తి వేయకపోతే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైసూరు యాదవ్, మేకల నాగేశ్వరావు యాదవ్, రామ్మూర్తి, రాంబాబు, వెంకటరమణయాదవ్, దానయ్య, మంగయ్య, వినయ్‌కుమార్, కోడి లింగయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీసీ సంఘాల నాయకులు

వ్యవహారిక భాషకు తొలి అడుగు 'గిడుగు'

తెలుగు భాష వ్యవహారిక రూపాన్ని సంతరించుకోవడం కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యవహారిక భాష ఉద్యమ స్ఫూర్తి గిడుగు రామ్మూర్తి పంతులు అని పలువురు వ్యక్తలు అన్నారు. మంగళవారం గిడుగు జయంతి సందర్భంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవాన్ని పలు విద్యాలయాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు వేమన శతక పద్యాలు, తెలుగు భాషా గొప్పదనాన్ని తెలిపే పాటలను పాడారు. – సాక్షి నెట్‌వర్క్



ఖమ్మం సహకారనగర్: నివాళులర్పిస్తున్న త్రివేణి పాఠశాల యాజమాన్యం



ఖమ్మంగాంధీచౌక్: కవిత డిగ్రీ, పీజీ కళాశాలలో పాట పాడుతున్న విద్యార్థిని

ప్రభుత్వ తీరు మారే వరకూ ఉద్యమం

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమామ్ ఖాదర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్వీపర్లు చేపట్టిన సమ్మె మంగళవారం 65వ రోజుకు చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. స్వీపర్లకు కనీసం వేతనాలు రూ.27వేలు ఇవ్వాలని, ఎక్స్‌గ్రేషియా కింద రూ.50 వేలు, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 5న హైదరాబాద్‌లో జరిగే సభతో ప్రభుత్వంతో తాడో పేడో తెల్చుకుంటామని, ప్రభుత్వం తీరు మారే వరకూ ఉద్యమం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వీపర్ల సంఘం నాయకులు బాల్యా, పుల్లయ్య, బొడ్డు రాములు, గుంజి బాబు, గోవర్ధన్‌చారీ, తోట అంజయ్య, సుక్యా తదితరులు పాల్గొన్నారు.

పాలకుల విధానాలపై పోరాడాలి



మాట్లాడుతున్న బండి రమేష్

కూసుమంచి: ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర విధానాలపై పోరాడాలని సీపీఎం పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం కూసుమంచిలో జరిగిన పార్టీ మండల జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలను వచ్చే ఎన్నికల్లో గద్దె దించాలని, ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఎంకు మద్దతు తెలపాలని ఆయన కోరారు. పార్టీ ఆధ్వర్యాన సెప్టెంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువులపై గ్రామాల్లో నిరసన కార్యక్రమాలను చేపడుతున్నందున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శీలం గురుమూర్తి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో మండల కార్యదర్శి యడవెల్లి రమణారెడ్డి, నాయకులు బిక్కసాని గంగాధర్, పందిరి వీరారెడ్డి, మూడ్ గన్యా నాయక్, కర్ణబాబు, భారతి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

తిరుమలాయపాలెం: పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మండల పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండల నాయకుడు ఉన్నం రాజశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని దమ్మాయిగూడెం గ్రామంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నందున కాంగ్రెస్ పార్టీ గతంలో చేపట్టిన పథకాలు, భవిష్యత్తులో చేపట్టే కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన ఓటరు జాబితాలో మార్పులు చేర్పులను తెలుసుకుని కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, సాగర్‌రెడ్డి, బాజా సత్యనారాయణ, పాప్యానాయక్, వెంకన్న, రమణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



సుమను సత్కరిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, అసోసియేషన్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: అంగన్‌వాడీ కేంద్రాల్లో పనిచేసే టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అసోసియేషన్(బీఆర్ఎస్‌కేవీ అనుబంధం) ప్రతినిధులు జిల్లా సంక్షేమాధికారి తాళ్లూరి సుమను కోరింది. మంగళవారం ఐడీవోసీలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంఘ గౌరవ అధ్యక్షుడు మాటూరి లక్ష్మీనారాయణ, ప్రతినిధులు సునీత, పారిజాతం, లక్ష్మి, ఉష, సుశీల, హసనా, నాగమణి, ఝాన్సీ, రెహానాలు నూతనంగా డీడబ్ల్యూఓ బాధ్యతలు చేపట్టిన సుమను కలిసి పుష్పగుచ్ఛం అందించి సమస్యలను వివరించాక శాలువాతో సత్కరించారు. ప్రధానంగా పనిభారాన్ని తగ్గించాలని, బీఎల్ఓ విధులను తొలిగించాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని కోరారు.

విద్యార్థులు లక్ష్య సాధనకు కష్టపడాలి

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు పోటీ ప్రపంచంలో లక్ష్యాలను ఎంచుకొని వాటి సాధనకు కష్టపడాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు వంగిపురపు రవికుమార్, శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్యలు పేర్కొన్నారు. శ్రీచైతన్య విద్యాసంస్థల్లో మూడు రోజుల వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులను మంగళవారం వారు ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సందేహాలను వ్యక్తం చేయగా... నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల అకాడమిక్ డీన్‌లు ఎస్ఆర్ఎస్‌డీ వర్మ, శేఖర్‌బాబు, ఏజీఎంలు సీహెచ్.బ్రహ్మం, జి.ప్రకాష్, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



కూసుమంచి: ప్రదర్శన చేస్తున్న మల్లేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

మండలాల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో మంగళవారం హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు పలు విన్యాసాలను ప్రదర్శించడంతో పాటు ఫొటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్